**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-3, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది: ఫిబ్రవరి 10, 2016.

## విలువైన ఆర్టీసి స్థలాలను కారుచౌకగా వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు మానుకోవాలి.

అత్యంత విలువైన ఆర్టీసి సంస్థ స్థలాలను ఆయాచితంగా ప్రైవేటు సంస్థలకు/ వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలను సి.పి.ఐ (యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది. ప్రజాధనంతో నిర్మితమైన ఆర్.టి.సి. బస్‌స్టాండ్‌లు, విలువైన స్థలాలను కారుచౌకగా ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టే ప్రయత్నాలు విరమించుకోవాలని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ డిమాండ్ చేస్తుంది.

రాష్ట్రంలో ఆర్టీసికి చెందిన 2.26 లక్షల గజాల స్థలాలను లీజుకు ఇచ్చే విషయంలో పాత విధానాన్ని కాదని లీజు గడువు 33 సం॥లనుండి 49సం॥లకు పెంచడం, అదనంగా మరో 25 సం॥లు గడువు పెంచే అవకాశం కల్పించటం సరైంది కాదు. బయానా ఫీజును 10 శాతం నుండి 5శాతం వరకు తగ్గించడం, లీజు విలువను 10 శాతం నుండి 5శాతంకు తగ్గించడం వంటి చర్యలు కొద్దిమందికి ప్రయోజనాలు చేకూర్చడానికే.

ఒకవైపు ఆర్టీసి నష్టాల్లో ఉందని చెబుతున్న యాజమాన్యం వస్తున్న ఆదాయంలో 26.40కోట్లు వదులుకోవడంలో ఏ విధంగా సబబు? ఆర్టీసికి ఉన్న స్థలాలన్నీ ప్రధాన నగరాలు/ పట్టణాల్లో ఖరీదైన ప్రాంతాల్లోనే ఉన్నాయి. అటువంటి స్థలాలను 75సం॥లు దీర్ఘకాలం లీజును ఇస్తే అనంతరం కూడా కోర్టులను ఆశ్రయించి వాటిని ఖాళీ చేయకుండా ఉండే ప్రమాదం ఉంది. ఈలోగా ప్రజావసరాలకోసం విస్తరణ పనులు చేపట్టే అవకాశం ఉండదు. ఆర్టీసి సంస్థ తన సొంత అవసరాలకు కూడా ఉపయోగించుకొనే వీలు లేకుండా పోతుంది.

అందువల్ల ఆర్టీసి యాజమాన్యం ఏకపక్షంగా లీజు విధానంలో మార్పులు చేస్తూ ఇచ్చిన టెండర్లను రద్దు చేయాలని సిపిఐ(యం) డిమాండ్ చేస్తుంది.

(పెనుమల్లి మధు)
రాష్ట్ర కార్యదర్శి